ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డికి సన్మానం

చంపాపేట, మార్చి6: సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ హౌజ్‌ఆఫీసర్(ఇన్‌స్పెక్టర్)గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సైదిరెడ్డిని బుధవారం చంపాపేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు, నాయకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ మాజీ ధర్మకర్త చేగోని మల్లేశ్ గౌడ్, పార్టీ డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొంబాయి, ఏరియా కమిటీ సభ్యులు పనుగుల జగదీశ గౌడ్, నాయకులు గుండెబోయిన చందుయాదవ్, బీసీ సెల్ కార్యదర్శి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ ఫరీక్ష ఫలితాల్లో వర్షితకు ప్రథమ స్థానం

వర్షితకు మెమోంటోను అందజేస్తున్న ఉపాధ్యాయులు

హయత్‌నగర్, మార్చి 6: ఐఐటీ, జేఈఈ, నీట్ మోడల్ పరీక్ష ఫలితాల్లో హయత్‌నగర్‌కు చెందిన కట్ట వర్షిత రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించినట్లు బుధవారం తెలిపారు. వర్షిత హయత్‌నగర్‌లోని సిటీ మోడల్ హైస్కూల్‌లో 7వ తరగతి చదువుతుంది. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినికి మెమోంటోను అందజేశారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని వర్షితను స్కూల్ అధ్యాపకుల బృందం, తల్లిదండ్రులు కట్ట రమ వెంకటేశ్ ముదిరాజ్ అభినందించారు.

బూటకపు హామీలతో మోసం

- ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలి
- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, మార్చి6: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉచితంగానే ఎల్ఆర్ఎస్ అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజక వర్గం పరిధిలోని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం చేపట్టిన ధర్నాకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. బీఆర్ఎస్ నేతలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలంటూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎల్ఆర్ఎస్ బాధితులకు అండగా ఉంటామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ గడువు మార్చి నెలాఖరుకు డెడ్‌లైన్ పెట్టడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఎందుకు మాట మార్చుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేఖతను మూట గట్టుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నో ఎల్ఆర్ఎస్, నో బీఆర్ఎస్ అని పిలిచారని ఆమె గుర్తు చేశారు. ప్రజలు నేడు నో ఎల్ఆర్ఎస్ అంటే నో కాంగ్రెస్ అని నినదిస్తారన్నారు. ఈ నెలాఖరు లోగా ఎల్ఆర్ఎస్ డబ్బులు వసూలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పెట్టిన గడువును ఉపసంహరించుకోవాలని డి మాండ్ చేశారు. 25 లక్షల కుటుంబాలపై భారం పడుతుందన్నారు. కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బడంగ్‌పేట డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్ల, మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మండలాల పార్టీ అధ్యక్షులు , ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, చైర్మన్లు, డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త

నయా పైసా ఖర్చు లేకుండా ..

ఎల్బీనగర్: ఎల్ఆర్ఎస్‌ను నయా పైసా ఖర్చు లేకుండా ఉచితంగా చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక సామాన్య ప్రజల నడ్డి విరిచే విధంగా మభ్యపెట్టడంపై నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ఆపైన నమ్మకద్రోహం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా ఆందోళన చేస్తున్నామన్నారు. ఎల్ఆర్ఎస్‌ను ప్రజలకు ఉచితంగా చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. లేఅవుట్ రెగ్యులరైజేషన్ పైసాఖర్చు లేకుండా చేస్తామని బూటకపు వాగ్దానాలతో ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆందోళనతో నిలదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్ గుప్త , మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, ప్రవీణ్, సాగర్‌రెడ్డి, జి న్నారం విఠల్‌రెడ్డి, పద్మానాయక్‌తో పాటుగా డివిజన్ల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



కందుకూరులో తహసీల్దారు గోపాల్‌తో చర్చిస్తున్న కోదండరెడ్డి

పెండింగ్‌లో 2,561 ధరణి దరఖాస్తులు

కందుకూరు. మార్చి 6 : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నమ్మకం, విశ్వాసం కల్పించడానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ధరణి సమస్యల పరిష్కార కమిటీ చైర్మన్ కోదండరెడ్డి తెలిపారు. బుధవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ గోపాల్, రైతులతో సమావేశమయ్యారు. వారిని అడిగి సమస్యలను తెలుసుకున్నారు. మండలంలో 2,561 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తహసీల్దార్ వివరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులే కాకుండా ఆన్‌లైన్, మీసేవల్లో దరఖాస్తులు చేసుకోకుండా ఇక మీదట తెల్ల కాగితంపై ఆధార్ కార్డు జిరాక్స్‌ను జత చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్పెషల్ డ్రైవ్ ఈ నెల 9వ తేదీ వరకు కాకుండా నిరంతరం కొనసాగుతుందని వివరించారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించి వర్షాకాల పంటకు ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా పథకం ద్వారా చెల్లిస్తామని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి భూ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేస్తామని తెలిపారు. అనంతరం రైతుల సమస్యలపై దరఖాస్తులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, గంగుల ప్రభాకర్‌రెడ్డి, సబావత్ క్రిష్ణా నాయక్, మహమ్మద్ అబ్జల్ బేగ్, డీల్లి శ్రీధర్ ముదిరాజ్, నరేందర్ నాయక్, వెంకట్‌రాంరెడ్డి, రాకేశ్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, బొక్క బూపాల్‌రెడ్డి, తల్లొజు వినోద్‌చారి, గుండ్ర సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మదన్‌పాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి, వెంకటేశ్, రాణాప్రతాప్‌రెడ్డి, తహసీల్దారు గోపాల్, నాయబ్ తహసీల్దార్ తాజుద్దీన్, ఆర్ఐ ప్రేమ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ పవన్‌కుమార్, కాలనీ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి

ఎల్బీనగర్, మార్చి 6: కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ అన్నారు. బుధవారం ఉదయం కొత్తపేట డివిజన్‌లోని స్నేహపురికాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని రోడ్లపై గుంతలను ప్యాచ్ వర్క్‌తో బాగు చేయిస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు పక్కన పేరుకుపోయిన మట్టి వ్యర్థాలను తొలగింపజేస్తామన్నారు. కాలనీవాసులకు అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహపురికాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అనంతుల సురేందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, నాయకులు అశ్విన్ సింగ్, కొత్త తిరుమల్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్నారులకు దంత వైద్య పరీక్షలు

చిన్నారులకు దంత వైద్య పరీక్షలు చేసిన వైద్యులు

ఆర్కేపురం, మార్చి 6 : జాతీయ దంత వైద్యుల దినోత్సవం సందర్భంగా బుధవారం ఓరల్ హెల్త్ ఫౌండేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాల అధ్యయన సంస్థలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. డా.ఎన్.కె.ఎస్. అరవింద్ డా.అనిరుధ్ మాథుర్, డా.సిరిచందన వారి సహాయ సిబ్బంది ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మానస మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలోని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, మానస సిబ్బందికి దంత వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డా.అనురుధ్ మాట్లాడుతూ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ మూడు సంవత్సరాలుగా దంత వైద్య రంగంలో పేద వారికి అన్ని రకాల దంత చికిత్సలు అందించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. దంత ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహించరాదని, దంత ఆరోగ్యాన్ని సంరక్షించుకోవటం ద్వారా ఇతరత్రా ఆరోగ్య సమస్యలు రాకుండా నివారించుకోవచ్చని పేర్కొన్నారు. ఆహారాన్ని చక్కగా నమిలి తినటం ద్వారా పోషక విలువలు శరీరానికి అందుతాయని, దంత సమస్యలు వచ్చినప్పుడు వెంటనే దంత వైద్యుల వద్ద పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు మదన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మి, మానస డైరెక్టర్ మెర్సీ మధురిమ, మానస సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



డాక్టర్స్ కాలనీలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళలు

ఆర్కేపురం, మార్చి 6 : మహిళలు సామాజిక, ఆర్థిక సాధికారతతో పాటు రాజకీయ సాధికారతను సాధించాలని డాక్టర్స్ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీ మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ రావు హాజరై మాట్లాడారు. మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. మానవ జాతికి మహిళ ఒక వరం అని తెలిపారు. మహిళా సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తమ కాలనీ మహిళలు సామాజిక సేవలో ముందుంటారని పేర్కొన్నారు. వచ్చే జాతీయ మహిళా దినోత్సవం వరకు కాలనీలో మహిళ మండలి నూతన భవనం సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లింగారెడ్డి, ఉపాధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, మహిళ మండలి అధ్యక్షురాలు కల్వకుంట్ల మమత, ఉపాధ్యక్షురాలు వక్కలంక అన్నపూర్ణ, కామినేని రామలక్ష్మి, వీరవల్లి జ్యోతి, ప్రధాన కార్యదర్శి సుగురు సంధ్య, అసోసియేషన్ సభ్యులు దండెం పద్మ, కైరంకొండ శిరీష, అన్నభత్తుల రమాదేవి, అంతోజు సూర్యకళ, రజిని, సుష్మ, శ్రీలక్ష్మి, వనితారెడ్డి, రచన, రేణుక, ప్రశాంతి, స్వప్న, శిరీష, నిర్మల, హరిక, గీత తదితరులు ఉన్నారు.

వేధింపులు భరించలేక మహిళ ఆత్మహత్యాయత్నం

- దాడులు చేసుకున్న ఇరువురి కుటుంబ సభ్యులు

మలక్‌పేట, మార్చి 6: భర్త, అత్త, మామల వేధింపులు భరించలేక చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన భార్య కుటుంబ సభ్యులు, బంధువులపై భర్త, అతడి స్నేహితులు దాడికి పాల్పడిన సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శాలివాహననగర్‌లో జరిగింది. సూర్యాపేట జిల్లా నూతన్‌కల్ మండలానికి చెందిన తిరుమలేశ్ నాలుగేండ్ల క్రితం బంధువుల అమ్మాయి అయిన ఊహను ప్రేమ పేరుతో లోబర్చుకొని గర్భవతి నిచేసి అబార్షన్ చేయించగా, పెద్దల సమక్షంలో మాట్లాడి కుటుంబ సభ్యులు పెళ్లి జరిపించారు. అయితే మొదటినుంచి ఈ పెళ్లి ఇష్టంలేని తిరుమలేశ్, అతడి తల్లిదండ్రులు, అన్నదమ్ములు ఆ తర్వాత ఊహను వరకట్నంకోసం వేధించటం మొదలుపెట్టారు. నిత్యం వేధింపులకు గురిచేస్తుండటంతో ఊహ ఈ నెల మూడోతేదీన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యా యత్నం చేయగా, ఆమె కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం శాలివాహననగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. విషయాన్ని తెలుసుకున్న తిరుమలేశ్ కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్దకు రాగా, ఆవేశంతో ఉన్న ఊహ కుటుంబ సభ్యులు వారిపై దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న తిరుమలేశ్ మంగళవారం తన స్నేహితులతో కలిసివచ్చి ఆస్పత్రి వద్ద ఊహ కుటుంబ సభ్యులపై దాడిచేయగా, వారు మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరువురు పరస్పరం ఫిర్యాదులు చేయటంతో మలక్‌పేట పోలీసులు ఇరువురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారంలో ముందుంటా

రామంతాపూర్,మార్చి 6 : ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడు ముందుంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం రామంతాపూర్ డివిజన్‌లోని శారదానగర్, గోఖలేనగర్ ప్రాంతాల్లో రూ.12 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లోనాణ్యత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు, ముస్తాక్, నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, బాల్‌రాజ్‌యాదవ్, కొప్పునర్సింగ్‌రావు, సూరంశంకర్, బోసాని పవన్‌కుమార్, ప్రశాంత్‌గౌడ్, పాలకూర శ్రీకాంత్‌గౌడ్, దయాకర్‌రెడ్డి, ఆనంద్, టోని, శ్రీనివాస్‌రెడ్డి, స్వప్న, లక్ష్మి, సబిత తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి

రామంతాపూర్ డివిజన్‌లోని డీమార్టు పక్కన లైన్, మెట్ల గల్లీ నుంచి 450 డయా పైప్‌లైన్ వేయాలని, భవానీ నగర్ కమిటీ హాల్ షెడ్డు నిర్మాణం , సత్యానగర్, రవీంద్ర నగర్, లక్ష్మికాంత్‌నగర్ కాలనీల్లో యూజీడీ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన.. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. అదే విధంగా సాయికృష్ణాకాలనీలో వీధినంబర్ 3,4లో సీసీ రోడ్లు వేయాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ము స్తాక్, పసుల ప్రభాకర్‌రెడ్డి, సూరంశంకర్, పవన్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ఆఫిల్‌శీను, జేసీబీ రాజు, మహిళా నాయకురాలు స్వప్న,లక్ష్మి, సబితా, తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి పూజలకు ఆహ్వానం

మన్సూరాబాద్, మార్చి 6: మార్చి 8వ తేదీన మహా శివరాత్రి పర్వదినం రోజున మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి వీరన్నగుట్టలోని ప్రాచీనమైన స్వయంభూ భద్రకాళి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాలకు హాజరు కావాలని కోరుతూ బుధవారం మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ పూజారి యాదగిరి, సభ్యులు బాలరాజుయాదవ్, శ్రీరాములు, శంకర్‌రెడ్డి, పారందసాయి పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠ

రామంతాపూర్ చిన్న చెరువులో నిర్మించిన గంగా భవానీ దేవాలయంలో బుధవారం ధ్వజ స్తంభ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, ముఠాగోపాల్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వద్దు

కందవుకూరు. మార్చి 6 : మొక్కల పెంపకానికి కృషి చేయాలని ఎంపీడీవో సరిత కోరారు. బుధవారం మండల పరిధిలోని దెబ్బడగూడ గ్రామాన్ని ఆమె సందర్శించారు. కార్యదర్శి పురుషోత్తంరెడ్డిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో గల శ్మశాన వాటికతో పాటు డంపింగ్, వనసర్సరీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనసర్సరీలో మొక్కల పెంపకాలని కృషి చేయాలని సూచించారు. ఉదయం, సాయంత్రం నీటిని సరఫరా చేయాలని కోరారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. అడవులు అంతరించి పోవడం వల్ల ఎడారిగా ఏర్పడుతుందని దీంతో వాతావరణ కాలుష్యం ఏర్పడి వర్షాలు సకాలంలో కురియడం లేదని తెలిపారు. వనసర్సరీలో అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు. పచ్చని గ్రామాలుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. తొలకరి వర్షాలు కురియగానే రోడ్లకిరువైపులా మొక్కలను నాటాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బడగూడలో వనసర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో సరిత

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT JADCHERLA
O.S.No. 97 of 2022
Between:
Smt. Chiluka Rekha ... Plaintiff
AND
Lingampally Gopal Reddy & Others
To ... Defendants
1. Smt. Bheemi Reddy Radha W /o Gunendar Reddy, age: 55 years, Occ: Agril., R/o H.No. 4-35, Pochamma basti, Venkateshwaranagar Colony, Jagathgiri Gutta, Hyderabad. (D5)
2. Smt. Srilatha w/o Rajender Reddy, age: 51 years, oce: Agril, R/o H.No. 10-1-28, B.N. Reddy Colony, Hyderabad. (D7). ...Defendants No. 5, 7

NOTICE

Whereas, the above-named plaintiff filed the above suit for partition and separate possession and claiming her share in the suit lands and in which you are arrayed as D5 & D7 In the suit, you are intentionally avoiding to receive the suit summons from the court. The above suit stands posted on **22-03-2024** for your appearance before the Hon'ble Court. You are informed to appear on **22-03-2024 at 10:30 am** before the said Hon'ble court either in person or through council, failing which the matter will be decided in your absence as per law.
"By the order of the Hon'ble Court"

B. YADI REDDY, B.Com, LL.B
Advocate & Notary, (Appointed by Govt. of A.P.)
GOMS. No:2560/2011 of AP. INDIA
HNo:1-48, Gandhi Nagar, Jadcherla, Dist. Mahabubnagar-509301. Cell: 9440424678

ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్, రిటైల్ అసెట్ సెంటర్ ఎల్బీనగర్ శాఖను డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ చల్లప్రవీణ్ కుమార్, ఏసీపీ ఐటీ సెల్ రాచకొండ కమిషనరేట్ నరేందర్ గౌడ్, జీఎం, ఎస్ఆర్‌హెచ్ రిటైల్ అసెట్ సెంటర్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డా. సంతోష్‌కుమార్ తదితరులు బుధవారం ప్రారంభించారు.

స్థాపితం: 21/12/1979, ఫోన్: 24520504, సెల్ నెం.9010200349
ది భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్
(ర.నెం.టి.బి.607)
(ఆర్థిక బ్యాంకు, ది హైదరాబాద్ (రంగారెడ్డి) జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్)
ఇం.నెం.17-2-626/4/ఎ, దోభీఘాట్ క్రాస్ రోడ్స్, సైదాబాద్, హైదరాబాద్-59.
సర్వసభ్య సమావేశపు నోటీసు
తేది.24-03-2024 ఆదివారము,
సమయం : ఉదయం 11.30 గంటలకు
స్థలము: నాదర్‌గుల్‌లోని సంఘ కార్యాలయ ఆవరణలో
ది భాగ్యనగర్ రైతుసేవా సహకార సంఘం లిమిటెడ్ వారు తమ సంఘ తదుపరి సర్వసభ్య సమావేశం ఆదివారం తేది: 24-03-2024 ఉదయం: 11.30 గంటలకు నాదర్‌గుల్‌లోని సంఘ కార్యాలయ ఆవరణలో చైర్మన్ శ్రీ మర్రి నర్సింహారెడ్డి గారి అధ్యక్షతన జరుపుటకు నిర్ణయించడమైనది. కావున సంఘ సభ్యులందరు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాము.
ఇట్లు:
పాలకవర్గ అనుమతితో
అలిస్ రెబేక
ముఖ్యకార్యనిర్వహకాధికారి
తేది : 07-03-2024